## వంగవీటి మోహన రంగా ఆశయాలు కొనసాగిస్తాం:మాజీ మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 26**

దివంగత వంగవీటి మోహనరంగా ఆశయాలు కొనసాగిస్తామని మాజీ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. రంగా 36వ వర్ధంతి వేడుకలను గురువారం మాజీ మంత్రి విడదల రజిని నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజలకు ఆయన ఆరాధ్య దైవంగా ఎదిగిన తీరు మరికొంత మంది దుర్మార్గులకు కంటగింపుగా మారిందని,అందుకే ఆయన్ను తెలుగుదేశం పార్టీ గుండాలు అతికిరాతకంగా మట్టుబెట్టారని గుర్తు చేశారు.అన్నీ వర్గాల సంక్షేమం కోసం రంగా విశేషంగా కృషి చేశారన్నారు.రంగా ఆశయాలు సాధించడం



కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం తపిస్తూనే ఉంటున్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# అమర వీరుల ఆశయాలను కొనసాగిస్తాం..

### వేలూరు గ్రామంలో ఘనంగా సిపిఐ శతవసంతాల వేడుకలు -అరుణ పతాకాలు ఆవిష్కరించిన వాసిమళ్ల దేవరాజు, బొంతా జాన్సన్

### కామ్రేడ్ బొంతా దానియేలు స్మార్తక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బొంతా ఏసు -25 మంది సిపిఐ సీనియర్ నాయకులను సన్మానించిన నాయకులు, ప్రజలు







చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 26 :

చిలకలూరిపేట రూరల్ మండలంలోని వేలూరు గ్రామంలో డిసెంబర్ 26వ తేదీ గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని బస్సు షెల్టర్ వద్ద బొంతా శేషయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వాసిమల్ల దేవరాజు సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించారు. లెనిన్ యూనిట్ సెంటర్ వద్ద శాఖ కార్యదర్శి బొంతా భగత్ సింగ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బొంతా జాన్సన్ ( చిట్టి) ఎర్రజెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్మారక స్థూపం వద్ద అమరజీవి కామ్రేడ్ బొంతా దానియేలు స్మారక స్థూపానికి సిపిఐ సీనియర్ నాయకులు బొంతా ఏసు (మిలిటరీ)పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో 1924 డిసెంబర్ 26వ తేదీన ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ నాటి నుంచి నేటి వరకు ప్రజల కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, పీడిత ప్రజల హక్కులకై అలుపెరగని సుదీర్ఘ చారిత్రక పోరాటాలకు వేదికైందని అన్నారు. ఎంతోమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు ప్రజల కోసం జరిగిన ప్రజా పోరాటాలలో అమరులయ్యారని, కొంతమంది జైలు జీవితం గడిపారని, మరి కొంతమంది తమ పూర్తి జీవిత కాలాన్ని కమ్యూనిస్టు పార్టీకి అంకితం చేశారని కొని యాడారు. పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టు పార్టీనే అని తెలిపారు. అధికారంలో ఉన్న లేకపోయినా తమ పోరాటం ఎప్పటికీ కొనసాగుతుందని అన్నారు. కారల్ మార్క్స్ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టేందుకు కార్మికులను కర్షకులను కూడగట్టి భవిష్యత్తులో మరిన్ని ప్రజా ఉద్యమాల నిర్వహించేందుకు తాము సమయతమవుతున్నానని అన్నారు. కార్యక్రమంలో పూర్వపు చిలకలూరిపేట నియోజకవర్గ సిపిఐ ఇన్చార్జి కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ, చిలకలూరిపేట సిపిఐ పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, నాయుడు శివకుమార్, మూసాబోయిన వెంకటేశ్వర్లు, ఆరాధ్యుల రామకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి బొంతా నాగేశ్వరరావు, వేలూరు గ్రామ సిపిఐ నాయకులు కరణం కోటేశ్వరరావు, బొంతా రాజారావు, బొంతా శేషయ్య, బొంతా నీలయ్య,బొంతా వీర్రాజు, బొంతా స్టాలిన్, షేక్ ఇబ్రహీం, షేక్ కాసిం పీరా, వంజా పీటర్ పాల్, వంజా జయపాల్, బొంత ఏషియా, ఆలూరి పురుషోత్తం, పోలకటి శ్యామలరావు, ఉల్లయ, ఎలికా శ్రీను, బొంతా భాగ్య రావు, బొంతా మూర్తి, బొంతా మస్తాన్, సురభి రోశయ్య, బొంతా నతానియలు, బొంతా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కలను దూరం చేసిన వైసీపీ ప్రభుత్వం

### గృహ ప్రవేశాలు చేయకుండనే బ్యాంకుల నుంచి నోటీసులు కూటమి ప్రభుత్వంలో తీరనున్న టిడ్కో లబ్దిదారుల కష్టాలు జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 26:**

పేదోడి సొంతింటి కలను నాటి వైసీపీ ప్రభుత్వం దూరం చేస్తే... పేదల ఆకాంక్షలను గుర్తించి వారి సొంతింటి కల సాకారం అయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ వచ్చేఏడాది జూన్ 12 నాటికి 1.18 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేసి, ప్రారంభిస్తామని రాష్ట్ర పురపాలక మంత్రి నారాయణ వెల్లడించటం వల్ల పేదల కల సాకారం కానున్నదని పేర్కొన్నారు.



**గృహ ప్రవేశాలు చేయకుండానే బ్యాంకుల నోటీసులు ..**

గత టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన టిడ్కో ఇళ్ల నిర్మాణ ప్రాజెక్టుకు వైసీపీ ప్రభుత్వంలో గ్రహణం పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేవారు. లబ్దిదారులకు మంజూరు చేసిన గృహాలపై గత ప్రభుత్వం బ్యాంకు ఋణాలు తీసుకుని, సొమ్మును డైవర్టు చేయడం జరిగిందన్నారు. ఫలితంగా ఆయా గృహాలు నాన్ పెర్ఫార్మింగ్ అస్సెట్లుగా మిగిలిపోయాయన్నారు.

రివర్స్ టెండరింగ్, లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు అంటూ వివిధ కారణాలు చూపి పనులు, కాంట్రాక్టర్లకు బిల్లులు నిలిపివేసిందని గుర్తు చేశారు.. దీంతో ఎక్కడి నిర్మాణాలు అక్కడే ఆగిపోయాయని,. ఇళు అందక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో టిడ్కో గృహాలకు సంబంధించిన నిర్మాణాలు, లబ్ధిదారుల ఎంపిక, లబ్ధిదారుల వాటా చెల్లింపులు, వారి పేరున బ్యాంకు రుణాలు మంజూరు వంటి ప్రక్రియ జరిగిందని, గత ఆరేడు సంవత్సరాల కిందటే లబ్ధిదారుల పేరున బ్యాంకు రుణాలు ఇవ్వడంతో బ్యాకుల్లో తీసుకున్న రుణాలను చెల్లించాలని కోరుతూ లబ్ధిదారులకు బ్యాంకు అధికారుల నుంచి నోటీసులు వస్తున్నాయని తెలిపారు. తమకు గృహాలు ఇంకా అప్పగించలేదు, రుణాలు ఎలా చెల్లిస్తామని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల ఖాతాల్లో వివిధ రూపాల్లో జమ అయిన నగదును టిడ్కో గృహం రుణం చెల్లింపుల కింద బ్యాంకు అధికారులు జమ చేసుకుంటున్నాయని వివరించారు. టిడ్కో గృహ లబ్దిదారుల కష్టాలు గుర్తించిన కూటమి ప్రభుత్వం నిలిచిన నిర్మాణాల పనులు ప్రారంభించటం, లబ్దిదారులకు బ్యాంకుల నుంచి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడం హర్షనీయమన్నారు. ఇందువల్ల లక్షలాది మంది లబ్దిదారులకు ప్రయోజనం చేకూరే అవకాశం ఉందన్నారు.

## మరమ్మత్తుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాకు ఆటంకం...



**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 26**

స్థానిక పురపాలక సంఘ పరిధిలో చెరువు రోడ్ నందు సింగ్ నగర్ నుండి మదర్ థెరిస్సా కాలని వరకు రా వాటర్ పంపింగ్ మెయిన్ పైప్ లైన్ పలు చోట్ల లీకులు ఏర్పడి నీటి సరఫరా నిర్వహణకు ఆటంకము కలుగుచున్నది. కావున సదరు రా వాటర్ పంపింగ్ మెయిన్ పైప్ లైన్ లీకులను అరికట్టుటకు డిసెంబర్ 28వ తేది అనగా శనివారం ఉదయం 9.00 గం ల నుండి రాత్రి 9.00 గం ల వరకు మరమ్మతులు చేపట్టటం జరుగుతుందని దిని వలన సుభాని నగర్, రాగన్నపాలెం, పురుషోత్తమ పట్నం, మార్కేండేయనగర్ మరియు భావానరుషినగర్ పరిసర ప్రాంతములకు పాక్షికముగా నీటిని విడుదల చేయుట జరుగును. కావున సదరు ప్రాంత ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోనుచు సహకరించవలసినదిగా మున్సిపల్ కమిషనర్ పతి శ్రీ హరిబాబు కోరారు.

## పేద ప్రజల సమస్యల కోసమే సిపిఐ పార్టీ పనిచేస్తుంది

### - జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ



**పెన్ పవర్,డిసెంబర్ 26, అద్దంకి**

కార్మికులు కర్షకుల కోసమే సిపిఐ పార్టీ పనిచేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. సిపిఐ పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం ఏల్చూరు, కొమ్మలపాడు, అడ్డరోడ్డు కుందుర్రు, సంతమాగులూరు గ్రామాలలో గురువారం సాయంత్రం జిల్లా నాయకులు మండల నాయకులతో కలిసి జెండాలను ఎగరవేశారు. కొమ్మలపాడు సిపిఐ జండా ఆవిష్కరణలో బాపట్ల జిల్లా కార్యదర్శి సింగర్ కొండ మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజలు,కార్మికులు, కర్షకుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఐ పార్టీ అని అన్నారు. కార్మికులు తమ హక్కుల కోసం పోరాడుతూ ఉంటే ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం కార్మికులకు తుపాకులతో కాల్చడం జరిగిందని ఆ రక్తంతో తడిసిన తెల్లటి గుడ్డను ఎగరవేస్తూ ఇదే ఎర్రజెండా అని ఆనాటి నాయకులు తెలిపారన్నారు. నిరంతరం పోరాటాలు చేసే జెండా అని కూడా అయన తెలిపారు. కొమ్మాలపాడు గ్రామంలో తాత ముత్తాతల నుండి సాగు చేసుకుంటున్న భూములను గతంలో తెలియని వారు హద్దులు వేసి భూమిని స్వాధీనం చేయడం జరిగిందన్నారు . ఆనాడు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐదారులను వ్యతిరేకంగా పోరాటం చేసి కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం జరిపి భూ పోరాటంచేసిన చరిత్ర గల పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి షేక్ ఖాదర్బాషా అద్దంకి నియోజకవర్గం కౌన్సిల్ సభ్యులు కాలేశావలి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అద్దంకి నాగేశ్వరరావు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## చీరాల నియోజకవర్గంలో ఘనంగా వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి



**చీరాల, డిసెంబర్ 26,పెన్ పవర్**

చీరాల నియోజకవర్గ పరిధిలోని, వేటపాలెం మండ లం కొత్తపేట శ్రీరామ మందిరం వద్దగల, జనసేన పార్టీ జెండా దిమ్మె వద్ద, స్వర్గీయ వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి కార్యక్రమాన్ని, జనసేన పార్టీ, కాపు నేతల సంయుక్త ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ వంగవీటి మోహ న రంగా చిత్రపటానికి, ప్రముఖ కాపు నేత దాసరి రాము, పూలమాలలు వేసి, రంగా కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ కాపు నే త తన్నీరు ప్రసాద్ మాట్లాడు తూ,స్వర్గీయ వంగవీటి మోహ న రంగా, కాపులకే కాక, దళిత బహుజన వర్గాలకు కూడా నా యకుడని, దళితుల కోసం పో రాటం చేస్తూ హత్య కావింపబ డటం, చాలా బాధాకరమన్నా రు. జనసేన నేత తన్నీరు ప్రసా ద్ మాట్లాడుతూ,కాపుల కోసం రంగా చేసిన సేవలను కొనియా డారు. తదనంతరం చీరాల ప్ర భుత్వ ఏరియా హాస్పటల్ నం దు, పండ్లు, రొట్టెలు పంపిణీ చే శారు.ఆయా కార్యక్రమాలలో, జనసేన పార్టీ వేటపాలెం మం డల అధ్యక్షులు ఉగ్గిరాల మా ర్కండేయులు, మామిడాల శ్రీని వాసరావు, అనుమకొండ కిషో ర్,గూడూరు శివరామ ప్రసాద్, లక్కాకుల నాగేశ్వర రావు, గో కుల్ కిరణ్ బాబు, రామకృష్ణ, గొట్టిముక్కల నాగేశ్వరరావు, లక్కాకుల లక్ష్మి, వీరమ్మ, తోట కోటేశ్వరి, జనసేన పార్టీ నాయ కులు, కార్యకర్తలు, కాపు నా యకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంటల బీమాకు సద్వినియోగం చేసుకోవాలి

## ఈనెల 31 వరకు గడువు పొడిగింపు









**అర్ధవీడు, పెన్ పవర్, డిశంబర్ 26**

మండలం లోని పెద్దకందుకూరు, అయ్యవారిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి, మహమ్మద్ మాట్లాడుతూ పంటల బీమాకు ఈనెల 31 వరకు గడువు పొడిగించారని రైతు సోదరులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు . అలాగే రబీ సీజన్లో సాగుచేసిన పంటలన్నింటికీ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో వరి,మిరప పంటకోతలు వాయిదా వేసుకోవాలని, కోసి కలాల్లో ఉన్న మిరపకాయలకు టార్పాలిన్ పట్టలతో కప్పి తడవకుండా భద్రపరచుకోవాలని రైతులకు సూచించారు. ఉద్యాన విస్తరణ అధికారి శేషగిరి వివిధ పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమము లో ఎఈఓ శివ, విఎఎ రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## 200 మంది విద్యార్థులకు టెస్ట్ పేపర్లు ఉచితంగా అందజేసిన యూటీఎఫ్ గుడ్లూరుశాఖ



**గుడ్లూరు, పెన్ పవర్, డిసెంబరు 26**

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 200 మంది విద్యార్థులకు టెస్ట్ పేపర్ల మెటీరియల్ ను యూటీఎఫ్ గుడ్లూరు మండల శాఖ గురువారం ఉచితంగా అందజేసింది. పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిపుణులైన ఉపాధ్యాయులచే టెస్ట్ పేపర్లు తయారు చేయిస్తుంది. ఈ టెస్ట్ పేపర్లు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉండటంతో వీటిని ఎక్కువమంది విద్యార్థులకు అందించే నిమిత్తం యూటీఎఫ్ గుడ్లూరు మండల శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గుడ్లూరు మండల వైద్యాధికారి మారుతీరావు, కావలి సబ్ ఇన్స్పెక్టర్ చేవూరు గ్రామానికి చెందిన ఎస్.సుమన్, గొర్రెపాటి వెంకటేశ్వర్లు, సోషల్ ఉపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ గుడ్లూరు, సాదు శ్రీనివాసులు, గణిత ఉపాధ్యాయుడు, జెడ్.పి. హెచ్.ఎస్ చినలాటరీపి పాల్గొని సత్కారాన్ని అందుకొని మెటీరియల్స్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ ముఖ్య అతిథులకు యూటీఎఫ్ గుడ్లూరు మండల శాఖ ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలుపుతుందని మండల యూటీఎఫ్ శాఖ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఎల్లమ్మతల్లి దేవస్థాన నిర్మాణానికి కాసు చారిటబుల్ ట్రస్టు భారీ విరాళం



**కొనకనమిట్ల పెన్ పవర్ డిసెంబర్ 26**

మండలంలోని కాట్రగుంట పంచాయితీ వెంగళపల్లి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మతల్లి ఆలయ నిర్మాణానికి కాసు చారిటబుల్ ట్రస్టు తరపున భారీ విరాళం అందజేశారు. గురువారం మండలంలోని బచ్చలకూరపాడు పంచాయితీ కాసు ఎస్టేట్ లో కాసు చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ కాసు వెంకటేశ్వరరెడ్డిని వెంగళలపల్లి గ్రామస్థులు కలిసి ఆలయ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. స్పందించిన వెంకటేశ్వరరెడ్డి ఎల్లమ్మతల్లి ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని వెంటనే ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలను గ్రామస్థులకు అందజేశారు. తాము అడిగిన వెంటనే ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందించిన కాసు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాట్రగుంట పంచాయితి ట్రస్టు సభ్యులు రాజాల రామిరెడ్డి, వెంగళపల్లి గ్రామస్థులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా గారి 36వ వర్ధంతి

**మార్కాపురం పెన్ పవర్ డిసెంబర్ 26**

మార్కాపురం జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయం నందు జనసేన నాయకులు విజయరావు నరసింహారావు ఆధ్వర్యంలో పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదవారి కోసం తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి పేదల గుండెల్లోకొలువైనప్రజానాయకులు, తరాలు మారిన తరగని చరిత్ర స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా 36వ వర్ధంతి సందర్భంగావారినిస్మరించుకుంటూ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ విచ్చేసివారిచిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, రఘుపతి శివ, మర్రి రమణ, పేరూరి భాస్కర్, ఇ.వెంకటేశ్వర్లు(ఇవిఎల్), బెల్లంకొండ గోపి, ఆకుల గురవయ్య, శాసనాల రంగనాథ్, తిరుపతయ్య, గొంవిందస్వామి, కాలంగి వెంకటేశ్వర్లు, బండి రాజా రమేష్, బెల్లంకొండ రామకృష్ణ, పిన్నెబోయిన శ్రీనివాసులు, బట్టగిరి మురలీధర్ రెడ్డి, దుగ్గి రామిరెడ్డి, న్యాయవాది ఉమ్మడి రవీంద్రా, మట్టం శ్రీను, ఈర్ణపాటి రమణ, ఈర్ణపాటి సుబ్బారావు, తిరుమలశెట్టి వీరయ్య, కంబం వెంకట రమణ, పిచ్చయ్య, శివ సింగ్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు ఆవుల వెంకట్, యాదగిరి శివ, రాంబాబు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ చార్జీల పెంపుపై చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలి

*ఈనెల 27వ తేదీ శుక్రవారం గిద్దలూరులో నిరసన కార్యక్రమాలు.*

*గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమాలు.*

*కొమరోలు మండలంలోని వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.*

*కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు, మండల వైసీపీ సీనియర్ నాయకులు నాదెండ్ల వెంగయ్య చౌదరి ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, ఎంపీటీసీలు విజ్ఞప్తి.*



**కొమరోలు పెన్ పవర్ డిసెంబర్ 26**

రాష్ట్ర కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 27వ తేదీ శుక్రవారం గిద్దలూరులో ధర్నా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లుగా కొమరోలు జడ్పిటిసి సభ్యులు సారే వెంకట నాయుడు మండల సీనియర్ వైసీపీ నేత నాదెండ్ల వెంగయ్య చౌదరి మండల పరిషత్ ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, కొమరోలు ఎంపీటీసీలు షేక్ సుభాని ఎం తిరుపతి రాజు, వైసీపీ నేత వి. మోహన్ రెడ్డి తదితరులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో తాము అధికారంలోనికి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని, అవకాశం ఉంటే తగ్గిస్తామని అప్పట్లో కూటమి నేతలు ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారం చేపట్టి ఆరు మాసాల లోపే విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచి పేదలు, నిరుపేదలు తదితరు అన్ని వర్గాల ప్రజలపై పెను భారం మోపారని వారు విమర్శించారు.

ఎన్నికల సమయంలో కూటమినేతలు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల మాట దేవుడు ఎరుగు కానీ విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపటం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ధర్నాలు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారని, అందులో భాగంగా గిద్దలూరు నియోజకవర్గ స్థాయిలో ఈనెల 27వ తేదీన గిద్దలూరులో విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి కుందూరు నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిరసన కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారన్నారు. కావున కొమరోలు మండలంలోని వైసీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అన్ని వర్గాల ప్రజలు ధర్నా నిరసన కార్యక్రమాలలో పాల్గొనేందుకు గిద్దలూరు తరలి రావాలని వైసిపి నేతలు కోరారు.

## దారకానిపాడు, బసిరెడ్డిపాలెంలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

### రైతులకు పలు సూచనలు చేసిన ఎంఏఓ





**గుడ్లూరు, పెన్ పవర్, డిసెంబరు 26:**

మండలంలోని దారకానిపాడు, బసిరెడ్డిపాలెం రైతు సేవా కేంద్రాల పరిదిలోని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం గురువారం జరిగినది. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం అని ఏవో అన్నారు. ఎం.ఏ.ఓ రవి కుమార్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా దారకనిపాడు రైతులకు ప్రత్తిలో ఎరువుల యాజమాన్యం గురించి అవగాహన కల్పిస్తూ 48 కేజీల నత్రజని 24కేజీల భాస్వరం మరియు 24కేజీ పొటాష్ నిచ్చే ఎరువులను వాడాలి. దుక్కిలో మాత్రం 150కేజీ ఎస్.ఎస్.పీ లేదా 50కేజీ డీఏపీ ఎరువులను వాడాలన్నారు. తదుపరి చెంచిరెడ్డిపాలెం పరిసర ప్రాంతాలలోని వరి పంటను పరిశీలయించడం జరిగినదన్నారు. కె.ఎన్.ఎం-1638 రకంలో ఆలస్యంగా మరియు ముదురు నారు నాటిన పొలములో త్వరగా వెన్ను తీయడం గమనించడం జరిగినదని, దీనికిగాను మామూలుగా వేసే యూరియాకు బదులుగా అర నుండి ఒక బస్తా వర్షాల అనంతరం చల్లిన యెడల కాలం పొడిగించబడి కొత్త వెన్నులు వస్తాయని ఏవో రవికుమార్ వివారిచారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచులు, నాయకులు మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ బాక్సింగ్ డే







**దొనకొండ డిసెంబర్ 26 పెన్ పవర్**

మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ హైస్కూల్లో ఈరోజు ప్రపంచ బాక్సింగ్ డే సందర్భంగా స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఈమధ్య నెట్ బాల్ లో నేషనల్ కు ఎంపిక కాబడిన ఫైజీ విద్యార్థినికి మరొక విద్యార్థి చంద్రశేఖర్ కు అభినందనలు తెల్పుతూ జాతీయ స్థాయిలో దొనకొండ కీర్తిని మరళా ఒకసారి మారుమ్రోగే విధంగా చేసిన చిన్నారికిని దర్శి మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధి మరియు పూర్వ విద్యార్థి కాపురం శ్రీనివాసరెడ్డి పాఠశాల గురించి విద్యార్థుల గురించి సుదీర్ఘంగా అందరిని ఆలోచింపజేసే విధంగా ప్రసంగించారు మారుమూల ప్రాంతాల ప్రతిభగల నిరుపేద విద్యార్థులకు మానవతా సంస్థ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని శ్రీనివాసరెడ్డి తెలిపారు పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## నూతన సంవత్సర ప్రత్యేక ప్రార్ధనలు

**దొనకొండలో డిసెంబర్ 26 పెన్ పవర్**

మండల కేంద్రంలోని బ్రహ్మ రావు పేటలో హోసన్నా మందిరం నందు ఈ నెల 31 తేదీ రాత్రి 9 గంటలకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించనున్నట్లు హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్ బాలరాజు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర వాగ్దానాలు అందించనున్నట్లు 2025 సంవత్సరం హోసన్నా మందిర్ బ్రహ్మ రావు పేట దొనకొండలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.



